కథ

... కె. ఎస్. వి. నరసింహమ్

ఆకాశం అందంగా ఉంది.'

అమ్మాయిలందరూ అందవికారంగా తయారౌతూన్న కాలంలో ఆకాశం కన్నా అందంగా అగుపించేది ఇంకేముంది?

అరుణతో ఆ మాటే అన్నాను.

నవ్వింది—'మీ ఉద్దేశం?'—

'దురుద్దేశం కాదు—'

'దురుద్దేశాలు మీకు చేతకావు—'

'థేంక్స్'—, అన్నాను.

నవ్వింది.

'కొందరు అమ్మాయిలైనా కొంత అందంగానైనా నవ్వగలుగుతున్నారు కాబట్టి—నాలాంటి వాళ్ళం ఇంకా బ్రతికుండ గలుగుతున్నాం......'

సిగ్గును నవ్వులో నొక్కి పట్టింది

'ఇవాళ ఇన్‌జనరల్ ఆడవాళ్ళనీ—ఇన్ పర్టిక్యులర్ నన్నూ—అవమానం చేస్తున్నారు—'

'అవమానమా?—అంత మాట!—'

'పోనీ—అవహేళన—'

'బ్రతికించారు—'

'ఇంతకీ మీరనేదేమిటి? మోడరన్ గర్ల్స్‌లో అందం తగ్గిపోయి అలంకారాలు పెరిగిపోతున్నాయి—అంతేగా?—'

'నా అభిప్రాయాన్ని మీరు సూక్ష్మంగా ఉపన్యసించారు'—

'థేంక్స్ ఫర్ ది కాంప్లిమెంట్', మళ్ళీ నవ్వింది— 'ఆడవాళ్ళకి సూక్ష్మ దృష్టి ఉందని ఒప్పుకున్నారు—'

'తప్పకుండా ఉంది. కాని, మరీ ఎక్కువగా ఉంది — మనిషిని మనిషిగా కాక అస్థిపంజరంలా చూసేదాకా—'

'అదిగో—మళ్ళీ—'

'సారీ—'

రెండు క్షణాలు మౌనంగా దొర్లిపోయాయి.

'రెండు క్షణాలు మౌనంగా దొర్లిపోయాయి—' అన్నాను వాచీ చూసుకుంటూ.

'మీరు కథకులు కావలసింది.' అంది నవ్వుతూ—

'కథలు చదివే వాళ్ళు కథలు రాయలేరు—' అన్నాను.

'మీతో ఇకమీద మాట్లాడను—' అంటూ లేచి నిలుచుంది. 'చీరంతా దుమ్ము పట్టింది—' అంటూ దులుపుకుంది.

'దుమ్ము కాదు—ఇసుక—'

'నా బుర్ర మసక'—

'పొయిట్రీ వొస్తోంది గవుమ—'

'ఉన్న తెలివి కాస్తా పోతోంది—పొయిట్రీ వస్తోందంటే—రాదూ మరీ—'

ఇద్దరం వెర్రిగా నవ్వుకున్నాం.

'యూనివర్శిటీ కాంపస్‌లో మనకన్నా వెర్రివాళ్ళుంటారనుకోను—' అంది, తలెత్తి చుక్కల్ని చూస్తూ హాయిగా గాలి పీలుస్తూ.

'వేసనుకుంటాను—', అన్నాను.

నా ధోరణి అలవాటే గనక అరుణ ఆశ్చర్యపోలేదు. 'ఎవరుంటారు?—' అంది.

'మిస్టర్ ఆనందరావ్...'

ఉలిక్కిపడి, రాత ఆపి తలెత్తాడు ఆనందరావు.

మేడమ్ కళ్ళు రోషంగా మెరుస్తున్నాయి 'మిస్టర్ ఆనందరావ్—ప్లీజ్ గో ఔటాఫ్ ది క్లాస్-ఇఫ్ యూ హావ్ గాట్ ఎనీ అదర్ వర్క్—' మేడమ్ గొంతు కూడా రోషంగా ఉంది.

రాస్తూన్న కాగితాలూ, ప్యాంట్ కి దుమ్ము కాకుండా బెంచీ మీద పరుచుకున్న కర్చీఫూ తీసుకుని క్లాసులోంచి వెళ్ళిపోయాడు ఆనందరావు.

ఆ తరువాత కథను ఎలా పొడిగించాలో తెలియలేదు ఆనందరావుకు. మేడమ్ తనని క్లాస్ లోంచి వెళ్ళిపొమ్మన్నందుకు బాధగా లేదు. తొలిసారిగా క్లాసులో కథ రాయాలని ప్రయత్నించి ఫెయిలై పోయానే అని విచారించాడు. పోనీలే— తనకు దొంగతనంగా పనులు చెయ్యడం చేతకాదు — అంటూ సమాధాన పడ్డాడు.

ఇంతకీ అసలు సంగతేమిటంటే ఆనందరావు క్లాసులోనే అరుణ అనే అమ్మాయి ఉంది.

అరుణ అందంగా ఉంటుందా లేదా అని ఆనందరావు ఎన్నడూ ఆలోచించలేదు. ఆ మాటకొస్తే ఏ ఆడపిల్ల అందం గురించి గానీ అతను పట్టించుకోలేదు. అతనికి ఆ కోరికా లేదు తీరిక అంతకన్నా లేదు.

అరుణ చాలా కొంటె పిల్ల.

ఇంకా చెప్పాలంటే— దొంగ పిల్ల.

ఆ వేళ మేడమ్ క్లాసుమొదలైన కొద్ది నిమిషాలకి, ప్రక్కనే కూచున్న మోహనరావు తన నోట్ బుక్ లో ఇలా రాసి ఆనందరావుకు చూపించాడు!

'బజ్జీ ఇంగ్లీష్ డ్రామాకాక వేరే ఏదో పుస్తకం చదువుతోంది చూడు—'

('బజ్జీ'— అరుణకుగల ముద్దు పేర్లలో ఒకటి—ఇంకొందరైతే మరీ ముద్దుగా 'బజ్జ్—' అని కూడా రిఫర్ చేస్తూంటారు—)

చూశాడు ఆనందరావు. అవును విజమే! అరుణ వేరే ఏదో పుస్తకం చదువుతోంది. అది తెలుగు పుస్తకమని శుభ్రంగా తెలుస్తూనే ఉంది. కాని, దానికి వేసిన అట్టమాత్రం పెద్దమనిషి తరహాగా ఉంది. అందుకే మేడమ్ దాన్ని కనిపెట్టలేదు.

ముందు బెంచీలో మొదటగా కూచున్న అరుణే అంత ధైర్యంగా పాఠాలు కాని పాఠాలు చదువుతూ ఉంటే తనుమాత్రం ఈ మేడమ్ చెప్పే ఇంగ్లీష్ డ్రామాబోర్ ను భరించలేకపోతూ కణతలు నొక్కుకుంటూ ఎందుకు కూచోవాలి? అనుకున్నాడు ఆనందరావు. అందుకే క్లాసులోనే కథ రాయడం మొదలుపెట్టాడు. కథలో మొదటి మూడులైన్లూ రాశాక హీరోయిన్ పేరుకి అరుణపేరే పెట్టుకున్నాడు.

పేజీ తిప్పడానికి కలం ఎత్తడం తప్ప; మొదలు పెట్టినవాడు మొదలుపెట్టినట్టే ఒకటిన్నర పేజీలు పరపరలాడించేశాడు. కాని, ఏముందీ — అంతలోనే పట్టుబడి పోయాడు!

లైబ్రరీకివెళ్ళి సెక్స్ పుస్తకంలో ఒక ఛాప్టరు చదివాడు. క్యాంటీన్ కు వెళ్ళి మంచినీళ్ళు తాగాడు. సిగరెట్టు వెలిగించి 'క్వీన్స్ రోడ్' (అది అమ్మాయిల హాస్టల్ రోడ్డుకి అబ్బాయిలు ఉంచుకున్న పేరు) మీద వస్తూండగా 'బొంయ్యి'మని సైరను కూసింది.

నిమిషాలమీద అమ్మాయి లందరూ బిల బిలమంటూ క్లాసుల్లోంచి వచ్చేశారు. అల్లంత దూరాన్నుంచే తన ఆడక్లాసు మేట్లనుచూసి, శ్రీశ్రీ పోజ్ లో సిగరెట్టు లాగుతూ తల ప్రక్కకి తిప్పుకున్నాడు ఆనందరావు. తనని చూసిందో లేదోగాని, అరుణ ఆడస్నేహితురాండ్రలో ఎవరితోనో ఏదో మాట్లాడుతూ ఎందుకో నవ్వుతోంది. గీతాంజలి, అమృతవల్లి, శ్రీలక్ష్మి (శ్రీలక్ష్మి వాళ్ళలో ఉందా లేదా?) కూడా కిలకిల కిలకిలమంటూ నవ్వారు. తననిచూసి నవ్వ లేదు కదా అనుకోలేదు ఆనందరావు. చాలా విషయాల్లో ఎవ్వర్నీ కేర్ చెయ్యక పోవడం ఆనందరావుకు అలవాటే!

తరువాత మోహనరావు చాలా బాధ పడ్డాడు 'అనవసరంగా మేడమ్ దగ్గర చెడ్డ అనిపించుకున్నావే—' అని వాపోయాడు.

ఆనందరావు నవ్వేశాడు.

'నా బాధ అదికాదు — కథ పూర్తి కాలేదే—అని' అందామనుకున్నాడు. కాని, అనలేదు.

అంటే మోహనరావు ఆశ్చర్యపోతాడు: ఆశ్చర్యపడే ముఖాల్ని చూడడం ఆనందరావుకు ఇష్టం లేదు.

* *

'ఇష్టం ఉన్నా లేకున్నా మొదలుపెట్టిన పని చివరంటా చెయ్యడం ఆనందరావు అలవాట్లలో ఒకటి. ఏదైనా పని మొదలు పెడితే అది పూర్తయేదాకా అతనికి విశ్రాంతి ఉండదు. రాత్రిళ్ళు నిద్ర అసలుండదు.

అయితే ఇప్పుడెలా?

ముందుగా ప్లాట్ సిద్ధం చేసుకోకుండా కథ రాయడం ఆనందరావుకు అలవాటు లేదు. మొదలుపెట్టిన కథ ముగించక పోవడంకూడా అతనికి అలవాటు లేదు.

మరెలా?

ప్లాట్ తయారుచేసుకోకుండా హటాత్తుగా క్లాసులో మొదలుపెట్టి ఒకటిన్నర పేజీతో ఆపేసిన ఆ కథ గతి ఏమిటి? రాసిన కాగితాలు చించి పారేద్దామనుకున్నాడుగాని, ఎందుకో అతని మనస్సు (అంతరాత్మ సంగతి ఆటుంచి) ఒప్పుకోలేదు. అప్పటికే యాభై కథలదాకా ప్రచురించిన అతని అనుభవానికి అలా చెయ్యడం తలవంపు అనిపించింది.

అసలు కథంటూ మొదలు కావడమే గొప్ప; తీరా మొదలయాక అది ఏదో ఒక పడక నడిచి ఏదో ఒక మలుపుతిరిగి ఎల్లాగో ఓలాగా అంతంకావాలి కదా?!?—

అరుణ కథలో నిజంగా తలనొప్పి వచ్చింది ఆనందరావుకు. 'మేకప్పుల పిల్లని అనవసరంగా దాన్నెందుకు తెచ్చి నా కథలో పెట్టుకున్నాను?' అని తనని తాను తిట్టుకున్నాడు. అరుణ పేరు పెట్టుకున్నంత మాత్రాన ఆవిడే కథానాయిక కావాలని ఎక్కడుంది? — అనుకున్నాడు. కాని, ఎంత కాదనుకున్నా ఆగిపోయిన కథలోని హీరోయిన్ని తలుచుకునే సరికల్లా అరుణ అరుణగానే కళ్ళ ముందు కదులుతోంది.

అరుణ అరుణగా చాలాకుండి కళ్ళ ముందు మెదులుతుందని ఆనందరావుకు తెలుసు. బి. ఏ. మూడోసారి తప్పి నాలుగో సారి మళ్ళీ పరీక్షలకి కూర్చునే మిష మీద మళ్ళీ యూనివర్శిటీకి వచ్చి హాస్టల్లో పేయింగ్ గెస్ట్ గా జేరి రోజూ సాయంత్రాలూ అతి ప్రేమ్మగా ముస్తాభై (అరుణ క్యాంటీన్ కు వస్తుందని తెలిసి) క్యాంటీన్లో కొచ్చి పోజులు కొట్టే నరేంద్ర: అరుణను గురించి ... ఎక్కడెక్కడేమనుకున్నాడో

తెల్ల వెంట్రుకలుండవు

పొగడడం మాకు ఇష్టంలేదు. కానీ మా "క్వీన్ రంజన్" ఆయుర్వేదిక్ సెంటెడ్ ఆయిల్ తెల్ల వెంట్రుకలను నల్లగా మార్చును. మొదట తెల్ల వెంట్రుకలు నల్లవిగామార్చి, అటుపైన నల్లని వెంట్రుకలే వచ్చును. ఈ ఆయిల్ జ్ఞాపకశక్తి కంటిచూపు వృద్ధిపరచును. లాభంపొందినవారు 1000 పైగా మాకు వ్రాసి యున్నారు. లాభం లేకున్న డబ్బు వాపసు. ధర రు. 10/—

Prem Trading Co. (V.N.)
P.O. Katri Sarai (Gaya)

35 సం॥ అనుభవం

వరిబీజము బుడ్డలు బీజకుట్టు
మొదలగు వ్యాధులకు ఆపరేషన్
లేకుండా గ్యారంటీగా బాగుచేయబడును

రావ్ అండ్ కో ఆసుపత్రి

గౌలిగూడ సిటీ బస్ డిపో ఎదురుగ,
రామ్ మందిర్ రోడ్, హైదరాబాద్-12 ఆ.ప్ర
ఆఫీస్ ఫోన్: 42870 ఇంటి ఫోన్: 38544.

ఆరోగ్య సౌభాగ్యములకు
మహిళలు ఆధారపడునవి
ఆరోగ్య-అనారోగ్య పరిస్థితులలో

లోధ్ర

గర్భపోషణకు, సుఖ ప్రసవమునకు

గర్భరక్షక

కేవిళ్ళకు, మలబద్ధకమునకు

మాదీఫల రసాయనం

ప్రసవానంతరం బలమునకు, క్షీరవృద్ధికి

సౌభాగ్య శొంఠి

68 సంవత్సరములకు పైగా
ప్రసిద్ధి గాంచిన ఔషధములు.

కేసరి కుటీరం ప్రైవేట్ లిమిటెడ్
మదరాసు—14.

ఏజెంట్లు:
సీతారామ జనరల్ స్టోర్సు (ఏజన్సీస్)
విజయవాడ

కథ

జెకొస్లొవేకియన్ టేప్ రికార్డర్‌లా మెదళ్ళో రికార్డు చేసుకుంటూ ఆయా వివరాలన్నీ (సొంత కవిత్వంతో సహా) ఆవిడ చెవుల్లో ఊదుతూ— ఆవిడ నోటి నుండి ఊడిపడే ప్రతిమాటకీ చంద్రకాంతి కోసం చకోరంలా నిరీక్షిస్తూ— టెక్స్ట్ బుక్సూ, నోట్సూ, గైడ్సూ— ఆవిడ ఏది కోరితే అది క్షణాల మీద సప్లయి చేసే రమేష్, 'అరుణ గురూ — భలే అమ్మాయి గురూ – భలే ఉంటుంది గురూ—' అంటూ బుర్ర కథ దళంలో పనిచేసిన వాడిలా తనకు తానే తందానలు చెప్పుకునే 'తెలుగు ఎం. ఏ. ప్రభాకర్—...ఇలా చాలా మందికి అరుణ పట్ల ఆసక్తి ఉందని ఆనందరావుకు తెలుసు.

కాని, ఏం లాభం?

అరుణ హీరోయిన్‌గా పనికిరాదేమోనని సందేహిస్తుంటే ఈ అబ్బాయిలు అసలు సైడ్ హీరోలుగా కూడా పనికిరారేమో అనిపించేలా ఉన్నారు.

మూడున్నర వారాలు కుస్తీలు పట్టి అరుణకో లవ్ లెటర్ రాశాడు నరేంద్ర. రాశాడేగాని దాన్ని పోస్ట్ చెయ్యలేదు. ఇంకెప్పటికీ చెయ్యడు కూడా. పోనీ—తన కథలో నరేంద్ర లెటర్ పోస్ట్ చేసేసినట్టు రాద్దామా అనుకున్నాడు ఆనందరావు. కథ తను రాసినంతవరకూ 'నేను' అనే రాశాడు. ఇంతవరకూ హీరోయిన్ హీరోని ఏ పేరుతోనూ సంబోధించలేదు. కాబట్టి హీరో ఎవరైనా కావచ్చు. నరేంద్ర కావచ్చు—కాకపోవచ్చు. ఇంకో సురేంద్ర కావచ్చు, మరో రవీంద్ర కావచ్చు—

నరేంద్ర పేరు పెడితే నరేంద్ర సంతోషిస్తాడు. కాని, కథ చదివితే అరుణ సంతోషించదేమో! అరుణ కొంచెం పొట్టిగా' ఉంటుంది. కాని, నరేంద్ర అరుణ కన్నా (కనీసం ఒక అంగుళం) పొట్టిగా ఉండి, అతను ఆమెకు తమ్ముడేమో అనిపిస్తాడు. ఛ! — వీళ్ళిద్దరికీ ఈడూ జోడూ సరిగ్గా కుదరదు. అదొహటిన్నీ — అరుణ ఎం. ఏ ఫైనల్ అయితే-నరేంద్ర బి. ఏ.-ఇంకా ఫెయిలే! ఈ జంట అస్సలేమీ బాగులేదు. అదీకాక, అరుణ కోసం ఉత్తరం పోస్ట్ చేసేపాటి ధైర్యం కూడా లేని నరేంద్ర-తను రాసే కథకి హీరో ఔతాడా?

కాలేదు.

రమేష్ చాలా మంచివాడిలా కనిపిస్తాడు; కాని, 'చాలా మంచివాడు' కాడు ఒట్టి 'కొంచెం 'మంచి' వాడు. కాకా రాయుడు. అరుణకూ అతనికీ మంచి జంట. (కాళిదాసు ఉపమానం ఉపయోగిస్తే—) నల్లమబ్బులో బంగారు మెరుపు మెరిసినట్టుంటుంది...రమేష్ నవ్వు చూస్తే ఆనందరావుకు మంట. అసహ్యం కూడాను. మొదటి నుంచి హీరోయిన్‌తో మంచిగా ఉండి ఆమెను నమ్మించి చివరికి మోసం చేసే పాత్ర అతనికి ఇవ్వొచ్చు. తప్పకుండా ఇవ్వొచ్చు, అప్పుడు వాడు విలన్ అవుతాడు గాని, హీరో కాడే! ప్రస్తుతం కథకి కావలసింది హీరో! హీరో—హీరోయిన్ ఏర్పడితే-అవసరమైతే ఆ తరువాత కదా విలన్!!-ఇప్పుడే ఏం తొందరొచ్చింది?

ఆనందరావు రమేష్‌ను అవతలికి నెట్టేశాడు.

ప్రభాకర్‌కి అరుణ అంటే ఇష్టం; ఎందుకంటే అరుణ ఒక అమ్మాయి కాబట్టి, పెళ్లికాని ఏ ఆడదైనా సరే ప్రేమకు అర్హురాలేనని అతని సిద్ధాంతం. అమ్మాయి దాకా ఎందుకు — అల్లంత దూరాన ఒక చీర కనిపిస్తే చాలు అతను ప్రేమించెయ్య గలడు. చీర కనిపించడం దాకా కూడా అవసరం లేదు—గాజుల గలగల వినిపిస్తే చాలు — ప్రేమలో పడిపోగలడు. ప్రభాకర్ లాంటి వాణ్ణి కథకి హీరో చేసెయ్యడం సులువే! కాని, ఆ సులువులోంచి చాలా చిక్కులొస్తాయి. అప్పుడు ప్రభాకర్ హీరో ఔతాడేమోగాని, అరుణ హీరోయిన్ కాజాలదు. ప్రభాకర్‌కు గల అసంఖ్యా ప్రేయసీ గణాల లిస్టులో అరుణ అతిసులభంగా 'ఫేడౌట్' అయిపోతుంది. ఏదైనా ఒప్పుకుంటాడు గాని కథలో హీరోయిన్ని హీరో 'డామినేట్' చెయ్యడం మాత్రం సహించలేడు ఆనందరావు. స్త్రీలంటే అతనికి పక్షపాతం. హీరోకేముందయ్యా?—ఏమీ లేదు. నవ్వులున్నా, షోకులున్నా, ఏడుపులున్నా, ప్రేమలున్నా, సెక్సున్నా, త్యాగాలున్నా — అంతా హీరోయిన్‌తోనే, పాఠకుల సింపతీ యెప్పుడూ

హీరోయిన్ వేషే వుంటోంది గానీ, హీరో లేడుండడు—ఆడ పాత్రల్లోనైతే మరీని — అదీ ఆనందరావు (తెలుసుకున్న) థీరీ.

ఆనందరావు మెదడులో డైనమోలు తిరిగాయి.

మొదలైన కథ పూర్తి కాకుండా ఆగకూడదు. తను చచ్చయినా సరే — కథని పూర్తి చెయ్యాలి. పోనీ-హీరోయిన్ అరుణనే చంపేస్తే ?

ఎలా చంపడం? అసలెందుకు చంపడం?

తను మొదలెట్టిన ధోరణి చూస్తే అరుణ ఎంతో హాయిగా చలాకీగా నవ్వుతూ తుళ్ళుతూ (సిగ్గుపడుతూ కూడా) ఉంది. పాపం, అంత అమాయకురాలిని ఎందుకు చంపడం ? ఎలా చంపడం ?? ఆమెకు జీవితంలో సమస్య లంటూ కూడా ఏవీ ఉన్నట్టు లేవే !

మెరుపు కొట్టినట్టయింది.

అసలు తన కథలోనే సమస్య ఉన్నట్టు లేదే !?! ఎలా? మరెలా?

సమస్య లేకపోతే సంఘర్షణెక్కడిది ? సంఘర్షణ లేకపోతే క్లయిమాక్స్ యెక్కడిది ?—

బాబూ—ఈ కథ ఒక సమస్య అయి కూచుందే !

శభాష్ ! — బాగుంది—కథలో సమస్య లేదు గానీ, కథే సమస్యగా వుంది.

అవును మరి—ఇది కథకుడి కథ—

(కంపోజిటర్ పొరబాటు లేదు — పైది కరెక్టే—) కాని, ఇంకా చెబితే—

ఇది కథకుడి వ్యథ.

కావ్యం లోంచి ప్రారంభమైన కథకి అరుణ హీరోయిన్ అయి కూచుంది. ఎలాగైనా సరే — కథ పూర్తి అయి తీరాలి. లేకపోతే కథకుడుగా ఆనందరావు 'ఆత్మలోకంలో దివాలా' తీసిపోతాడు.

కథ జరగాలంటే కల్పన ఉండాలి.

కల్పన కుదరడం లేదు. మరైతే ఏం చెయ్యాలి ?

* * *

ఆరునెల్ల తర్వాత ఒకదినం రాత్రి ఒక ఇంటి వెన్నెల కురిసే డాబామీద మెత్తటి పరుపుమీద తెల్లటి దుప్పటిని పరిచి నవ్వుతూ ఒక యువతి అడిగింది 'నేనొక టడుగుతాను—ఏమీ అనుకోరు కదూ?—'

అలవాటైన పరధ్యానంతో పిట్టగోడ ప్రక్కగా పచార్లుచేస్తూ సిగరెట్టు పీలుస్తూ మేఘాల్ని వెన్నెల్లోకి వదులుతూన్న యువకుడు ఆ మాట వినిపించుకోలేదు.

'ఏమండోయ్—మిమ్మల్నే—' అందామె అతనికి దగ్గరగా వచ్చి.

'ఏమిటి?—'

'ఒక సంగతి అడుగుతాను—ఏమీ అనుకోకుండా చెబుతారు కదూ?—'

'అడగు—'

'మీరు నన్నెందుకు పెళ్ళి చేసుకున్నారు?—'

'అంటే?—'

'అంటే—నేను ... మీకు ... ఎందుకు నచ్చాను?—'

యువకుడు — ఆనందరావు... యువతి— అరుణవేపు వింతగా చూశాడు. నిట్టూర్చాడు. 'అదంతా ఒక పెద్ద కథ—', అన్నాడు.

'అయితే చెప్పరు కదూ?—' అంది అరుణ.

'చెప్పడానికేముంది ? మనం ఫైనల్‌లో ఉండగా ఒకదినం డ్రామా చెబుతూ మేడమ్ నన్ను క్లాసులోంచి పంపించేసింది—గుర్తుందా?—'

'లేకేం ? నిజానికి ఆ క్లాసూ నాకు చెడ్డబోరు కొట్టింది—నేనూ ఏదో వేరే పుస్తకం చదువుకుంటున్నాను—అవునూ—

అనకాపల్లిలో జరిగిన నాటికలపోటీలో 'రాజీనామా' నాటికకు దర్శకత్వం వహించి ఉత్తమ దర్శకుడుగా బహుమతి పొందిన డాక్టర్ వి. జి. వి. వరసింహారావు.

మీరప్పుడప్పుడేదో రాస్తున్నట్టున్నారు కదూ? ఏమిటి రాస్తున్నారు?—'

'కథ—'

'ఏమిటీ?!—'

'అవును, కథే—'

'—అయినా క్లాస్‌లోనా కథలు రాయడం?—'

'క్లాస్‌లో కథలు జరిగితే క్లాసులోనే రాస్తే తప్పా?—ఇంతకీ అది మనకథే—'

అరుణ అదోలా చూసింది.

'నిజం — నమ్ము — అది మన కథే—'

నమ్మిందో లేదోగాని నవ్వింది అరుణ.

ఆమె నవ్వు (కొంత అందంగా ఉంటుందని మొదట తెలుసు గాని) అంత అందంగా వుంటుందని అంతవరకూ తెలియదు ఆనందరావుకు.

తెల్లనివెన్నెల్లో ఆమె పల్వరుస వింతగా మెరిసింది.

ఆమె కళ్ళు ఆకాశం వేపు చూస్తూ విచ్చుకున్నాయి.

'ఆకాశం అందంగా వుంది కదూ?...'

అంది అరుణ పారవశ్యంగా.

ఉలిక్కిపడ్డాడు ఆనందరావు. విలువునా వణికిపోయాడు.

అతని శరీరం మీద రోమాలు నిక్కబొడుచుకున్నాయి. ఏదో పట్టరాని హర్షం వల్ల అతని కళ్ళు చప్పున మెరిశాయి. అతని ఆనందానికి కారణమేమిటో అతనికి వెంటనే గుర్తు రాలేదు. ఆ నాడు క్లాస్ రూములో తను రాసిన కథలో మొదటి వాక్యం అతని మనస్సులో లీలగా మెదిలింది.

అతను కల్పించింది నిజమైందా?

లేక,

నిజాన్నే అతను కల్పించాడా ??

మనోనేత్రం ముందు దృశ్యాలు దృశ్యాలు కదిలి పోతూండగా అరుణ వంక అలాగే చూస్తూ చలనం లేని రాతిబొమ్మలా చాలా సేపు ఉండిపోయాడు ఆనందరావు.

తన మాటకి అతని సమాధానం ఏమిటో పట్టించుకోకుండా చేతలు వెనక్కి ఆన్చి ముఖం పైకెత్తి ఆకాశం లోకి చూస్తూ ఇంకా అదే పారవశ్యంతో తనకు తానే చెప్పుకుంటోంది అరుణ—

'ఆకాశం అం...దం...గా ఉంది...'